ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ f : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-12-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 322 పేజీలు: 8+4 వెల: 6.50

రెండు బస్సు ప్రమాదాల్లో 53 మంది మృతి

అమెరికాకు మళ్లీ షట్‌డౌన్ గండం

5



# పార్లమెంటు వద్ద బాహాబాహీ

### ఘర్షణలకు దిగిన కాంగ్రెస్, బిజెపి ఎంపీలు

అంబేద్కర్‌ను అవమానించారంటూ ఒకరిపై ఒకరు ఆరోపణలు

ఇద్దరు ఎంపీలకు గాయాలు, ఆస్పత్రికి తరలింపు

**తనను తోసేస్తే గాయాలయ్యాయని స్పీకర్‌కు బిజెపి నాయకులపై ఫిర్యాదు చేసిన ఖర్గే**

రాహుల్ వల్ల తమ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముఖేశ్ రాజ్‌పుత్‌లు గాయపడ్డారని బిజెపి ఫిర్యాదు

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** పార్లమెంట్‌సాక్షిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అంబేద్కర్‌ను అవమానించారని విపక్ష ఇండియా కూటమి సభ్యులు పెద్ద ఎత్తున నిరసనకు దిగడంతోప్రతిగా కాంగ్రెస్ అంబేద్కర్‌ను అవమానించిందంటూ బిజెపి ఎంపిలు పోటాపోటీ నిరసనలకు దిగడంతో >>2

**రాహుల్ గాంధీపై హత్యాయత్నం కేసు: బిజెపి**

**నా సోదరుని కుట్రపూరితంగా ఇరికిస్తున్నారు: ప్రియాంక** 5

**అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా దేశవ్యాప్త ఆందోళన: ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే**

# కెటిఆర్‌పై 'కార్' కేసు



### ఫార్ములా ఇ-కార్ రేసింగ్ స్కాంలో చర్యలు ఆరంభించిన ఎసిబి

ఎ-1 కెటిఆర్, ఎ-2 ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్, ఎ-3 బిఎల్ఎన్ రెడ్డి

వారిపై 4 సెక్షన్ల కింద కేసులు.. ఎఫ్ఐఆర్ నమోదు

విచారణ కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు19:** తెలంగాణలో రాజకీయ ప్రకంపనలు ఏర్పడ్డాయి. రాష్ట్రంలో ఫార్ములాఈ కార్ రేసింగ్ స్కామ్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రమారావు (కేటీఆర్) పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిని చేర్చారు. విదేశీ కంపెనీకి ఎలాంటి అనుమతులు లేకుండానే రూ. 55కోట్లు చెల్లించారనే ఆరోపణలతో కేసు నమోదయింది. కెటిఆర్ ఆదేశాలతోనే అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు ఏసీబీ అభియోగాలు మోపింది. అరవింద్‌కుమార్ ఓ విదేశీ కంపెనీకి ఇండియన్ కరెన్సీని ఎలాంటి అనుమతి లేకుండా చెల్లించడంపై తెలంగాణ ప్రభుత్వానికి రూ.8 కోట్ల ఫైన్‌ను ఆర్‌బిఐ వేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆర్‌బిఐ రూ.8 కోట్లు చెల్లించింది. ఈ నేపథ్యంలో కేటీఆర్ పై కేసు నమోదు చేయడానికి అనుమతించాలని గత నెల గవర్నర్‌కు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. దీంతో, కేటీఆర్ పై కేసు నమోదు చేయడానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నాలుగు,ఐదు రోజుల క్రితం అనుమతిని ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కేసు నమోదు చేయాలంటూ రెండు రోజుల క్రితం ఏసీబీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లేఖ రాశారు. గవర్నర్ అనుమతిని కూడా లేఖకు జత చేశారు. ఈ క్రమంలో కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసింది. నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. 13 (1) ఏ, 13 (2), పీసీ యాక్ట్, 409,120 బీ సెక్షన్ల కింద కేసు నమోదు >>2

### బరాబర్ చెబుతున్నా.. ఏ తప్పూ చేయలేదు

**నిర్వాహకులకు రూ.55 కోట్లు చెల్లించిన మాట నిజమే..**

ఇ-రేసింగ్ ప్రమోటర్ల చీఫ్ అల్బర్టో గత డిసెంబర్‌లో సిఎం రేవంత్‌ను కలిసారు: మీడియాతో కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు19:** ఫార్ములా ఈ రేస్ నిర్వాహకులకు రూ. 55 కోట్లు చెల్లించింది వాస్తవం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. లైసెన్స్ ఫీజు రూ. 74 లక్షలు వాపస్ పంపుతూ ఎఫ్ఎంఎస్‌ఏ వాళ్ల లేఖ రాశారు >>2



గురువారం ఎడ్లబళ్లపై అసెంబ్లీకి వస్తున్న బిజెపి ఎమ్మెల్యేలు

### ఎడ్లబళ్లపై అసెంబ్లీకి బిజెపి ఎమ్మెల్యేలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు19:** రాష్ట్రంలో రైతుల సమస్యలు పరిష్కరించకుండా, శాసనసభలో రైతు సమస్యలపై చర్చించకుండా ప్రభుత్వం దాటవేత వైఖరిని అవలంభించడాన్ని నిరసిస్తూ బీజేపీ ఎమ్మెల్యేలంతా గురువారం ఎడ్లబండిపై అసెంబ్లీ సమావేశానికి హాజరయ్యారు. శాసనసభ సమావేశాల సందర్భంగా వినూత్నంగా నిరసనలు తెలియజేస్తున్న ప్రతిపక్షాలు ఒక్కొక్కరు ఒక్కో తీరులో తమ నిరసన వ్యక్తం చేశారు. లగచర్ల రైతుల అరెస్టుకు నిరసనగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు బేడీలతో ఇటీవలే సభకు హాజరయ్యారు. అలాగే ఆటో డ్రైవర్ల కష్టాలను గుర్తించాలంటూ ఆ పార్టీ నేతలంతా ఆటో డ్రైవర్ల డ్రెస్సులు ధరించి అసెంబ్లీకి వచ్చి నిరసన తెలిపారు.గురువారం రాష్ట్రంలో రైతులసమస్యలను తీర్చాలంటూ >>2

# 6.71 లక్షలకోట్ల అప్పుల్లో రాష్ట్రం

## గత ప్రభుత్వ రుణభారం, పెండింగ్ బకాయిలకే భారీ ఖర్చు

### మిగులు బడ్జెట్‌తో కాంగ్రెస్‌కు ఇచ్చాం



**బిఆర్ఎస్ హయాంలో చేసిన అప్పు రూ.4.17 లక్షల కోట్లు మాత్రమే.. సభలో హరీష్‌రావు**

**హైదరాబాద్, డిసెంబరు 19 ప్రభాతవార్త:** శాసనసభలో కాంగ్రెస్ వ్యవహార తీరుపై మాజీ మంత్రి హరీష్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరు అబద్ధాలుచెప్పు,అవే అబద్ధాలను పదేపదే చెప్పు, మళ్ళీ మళ్ళీ చెప్పు, దబాయించి చెప్పు, బెదిరించి చెప్పు, పెద్ద గొంతుతో చెప్పు, ఎదుటివారి గొంతు నొక్కి చెప్పు, ఎన్ని విధాలైనా చెప్పు, కానీ, అబద్ధాలు మాత్రమే చెప్పు,ఎట్టి పరిస్థితుల్లోనూ నిజం మాత్రం చెప్పకు అన్నట్టుగా ఉందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. శాసనసభలో చర్చ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అప్పులపై మాజీమంత్రి హరీష్ రావు >>7

### గాడిన పడుతున్న ఆర్థిక పరిస్థితి

**అసెంబ్లీ చర్చలో డి.సిఎం భట్టివిక్రమార్క**

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మొత్తం అప్పులు 6 లక్షల 71 వేల కోట్ల రూపాయలుగా ఉన్నట్లుగా డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క వెల్లడించారు. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7 లక్షల 10 వేల కోట్ల రూపాయలుగా ఉన్నట్లు తెలిపారు. అసెంబ్లీలో రాష్ట్ర అప్పులపై గురువారం మధ్యాహ్నం స్వల్పకాల చర్చ జరిగింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం అప్పుల వివరాలను వెల్లడించారు. అధికారంలోకి వచ్చాక లక్ష కోట్ల రూపాయల మేర అప్పులు చేశామని బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఎఫ్ఆర్‌బిఎం నిబంధధనలకు లోబడి 52 వేల కోట్ల రూపాయల చొప్పున అప్పు తెచ్చామని, అంతకు మించి అప్పు చేయలేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ బిల్లులే 41 వేల కోట్ల రూపాయలు కట్టి, 43 వేల కోట్ల రూపాయల అప్పులు తీర్చామని వివరించారు. అదేవిధంగా రూ.26 కోట్ల మిత్తీలు కట్టామని తెలిపారు. బిఆర్ఎస్ పెట్టిన పెండింగ్ బిల్లులలో 12 వేల కోట్ల రూపాయలు కట్టామని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ నేత హరీష్ రావు ఉన్నవి లేనట్లు లేనివి ఉన్నట్లు చెప్పడంలో ఆరితేరిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్లలో అప్పులు తప్ప చేసిందేమీ లేదని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతున్నామని తెలిపారు. డబ్బులన్నీ దుబారా చేస్తున్నారని విమర్శిస్తున్నారని, అధికారంలోకి వచ్చిన వెంటనే శ్వేతపత్రం విడుదల చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. అప్పులపై మాజీ మంత్రి హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆర్బీఐ రిపోర్టును చూపిస్తూ సభను పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. మహాలక్ష్మీ స్కీంతో ఆర్టీసీని గాడిలో పెట్టామని, బీఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ ఏఏ సంక్షేమ పథకాలపై ఎంత ఖర్చు చేశారో ఆయన వివరించారు. దుబారా కాదు తాము ఖర్చుచేసింది గతప్రభుత్వం చేసిన అప్పులు,వాటి కిస్తీలు,వడ్డీలకే అంతకన్నా అధికంగా చెల్లించాల్సి వస్తోందన్నారు. తెచ్చిన అప్పుల కంటే చెల్లింపులే ఎక్కువ అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు 40వేల 150 కోట్లు విలువ చేసే బిల్లులు పెండింగ్ పెట్టారని వివరించారు. అందులో 12వేలకోట్ల రూపాయలు చెల్లించామని తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ చేసిన అప్పులకు తాము >>2





### రాజ్యసభ ఛైర్మన్‌పై అభిశంసన డిస్మిస్

**ఆ నోటీసు దుస్సాహసం, పార్లమెంటు ప్రతిష్టకే అవమానకరం: వైస్ ఛైర్మన్**

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** ఉపరాష్ట్రపతి రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ థంకర్‌ను తొలగించాలంటూ రాజ్యసభలో విపక్షం ఇచ్చిన నోటీసును ఉపసభాపతి హరివంశ్ గురువారం డిస్మిస్‌చేసారు. ఇది ఎంతమాత్రం సరికాదని, తీవ్రస్థాయిలో తప్పు పట్టదగినదని, ఒక విద్వేషపూరిత ధోరణిలో వచ్చిందని, రాజ్యసభ ఛైర్మన్‌ప్రతిష్టను దిగజార్చేదిగా ఉందని వ్యాఖ్యానించినట్లు రాజ్యసభ వర్గాలు వెల్లడించాయి. రాజ్యసభ సెక్రటరీ జనరల్ పిసి మోడీ సభలో ఉంచిన ఈ నోటీసుపై డిప్యూటి ఛైర్మన్ సంచలన వ్యాఖ్యలుచేసారు. ఈ పదవీచ్యుతి నోటీసు రాజానయంగబద్ధమైన సంస్థలను అప్రతిష్టపాలుచేయడంతోపాటు ప్రస్తుత ఉపరాష్ట్రపతి ప్రతిష్టను మంటగలిపే విధంగా ఉందని అన్నారు. కనీసం >>2

## చట్టసభలను, ప్రజలను అవమానిస్తున్న విపక్ష నేత

### హరీష్‌పై మంత్రి కోమటిరెడ్డి విమర్శ

**హైదరాబాద్, డిసెంబరు 19,ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీలో మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డికి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావుకు మధ్య గురువారం కూడా షరామామూలుగానే మాటల యుద్ధం కొనసాగింది. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌పై, హరీష్‌రావులపై ఆర్అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి తనదైనశైలీలో మాటల తూటాలు పేల్చి హరీష్‌రావుతో చురకలు పెట్టించుకొని గమ్మున వెళ్ళిపోయారు. ప్రతిపక్షనేత సభలకు రాకుండా ఇటు చట్టసభలను అటు ప్రజలను అవమానపరస్తున్నారని కెసిఆర్‌ను కొంత సేపు నిందించారు. హరీష్‌రావు వెంటనే మంత్రి ప్రసంగంను అడ్డకొని మంత్రిని ఒక మంత్రి ప్రశ్నించే కొత్త సాంద్రాయం ఏంటని ప్రశ్నించారు. ప్రశ్నోతర్తరాలు కేవలం ఎమ్మెల్యేలకు మాత్రమే అవకాశం ఇవ్వాలని ఇలా మంత్రులకు ప్రశ్నలుఅడిగే కొత్తసాంప్రదాయానికి తెరలేపవద్దని స్పీకర్‌కు హరీష్‌రావు సూచించారు. దీనితో కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఆగ్రహం చెంది నల్లగొండ ప్రజల కడుపులో ఆవేదన ఎలా ఉంటుందో చెప్పాను. డబ్బు ఉన్నవాళ్ళు హైదరబాద్ వచ్చారులేనివాళ్ళు అక్కడ ఇబ్బందులు పడుతున్నారు. ఆయనకు నల్లగొండ నాగురించి మాట్లాడే హక్కులేదు. పదేళ్ళు వాళ్ళు మూసీ గురించి పట్టించుకోలేదు. హరీష్‌రావు ప్రతిపక్షనేతన లేక డిప్యూటీ ప్రతిపక్షనేత ఏ హోదాలో ఆయన మాట్లాడుతున్నారు. అసలుహరీష్‌రావు ఎవరు ? ఆయనకు అడిగే హక్కులేదు! ప్రతిపక్షనేత కెసిఆర్ ఎక్కడ?. హరీష్‌రావు మామూలు ఎమ్మెల్యే ఆయనకు అంతగా మాట్లాడేందుకు ఎందుకు అనుమతిస్తున్నారని అని స్పీకర్‌ను కూడా కొమటిరెడ్డి ప్రశ్నించారు. హరీష్‌రావు వెంటనే కలుగజేసుకొని మంత్రిమండలి సమిష్టిబాధ్యతతో ఉంటుందని మంత్రి సభకువెల్లడించే విషయాలలో ఆయన భాగస్వామ్యం ఉంటుందని ఆయనే ప్రశ్నలు వేయడం ఏంటని అన్నారు. మీకు ఏదైనా ప్రశ్నలు ఉంటే మీ సమావేశాల్లో ప్రశ్నించుకోండి ఇక్కడ పూర్తిగా ఎమ్మెల్యేలకు మాత్రమే అవకాశం ఉంటుందని స్పీకర్ సర్ ఈ సంస్కృతి సరికాదు అంటూ హరిష్‌రావు అన్నారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్‌కు మేం నల్లగొండకు కాళేశ్వరం జలాలు ఇచ్చామని ఆయన సమాధానం ఇచ్చారు. మీ పాలనలో నల్లగొండకు తీవ్ర అన్యాయం చేశారని అందుకే ఏకలింగం ఒక్కడే మాజిల్లాలో బోటాబోటి మెజర్టీతో గెలిచారని అన్నారు. మేం గెలిచిన చోట్ల 70వేల మెజార్టీలో గెలిచామని మీవోడు రెండు మూడు వేల మెజార్టీతో గెలిచారని కొమటిరెడ్డి ఎద్దేవా చేశారు.



### మార్చి 21 నుంచి టెన్త్ పరీక్షలు

**దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యే అవకాశం**

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 10వ తరగతి విద్యార్థులకు మార్చి 21 నుంచి వార్షిక పరీక్షలను నిర్వహించనున్నారు. ఏప్రిల్ 4 వరకు ఎస్ఎస్‌సీ పరీక్షలు కొనసాగనున్నాయి. పరీక్షలు ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. అయితే మార్చి 28, 29న జరగనున్న సైన్స్ ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ పరీక్షలు మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి >>2

## సూటిగా సమాధానం చెప్పలేరా?

### కాళేశ్వరం విచారణలో జస్టిస్ ఘోష్ ఆగ్రహం

చాలా సంవత్సరాలైంది మరిచిపోయా: సోమేష్‌కుమార్

కలెక్టర్‌లను మాత్రమే కోఆర్డినేట్ చేశా: స్మితాసబర్వాల్

**హైదరాబాద్, డిసెంబరు 19,ప్రభాతవార్త:** తెలంగాణ చీఫ్ సెక్రటరీగా ఉన్నప్పుడు కేబినెట్ నిర్ణయాల మేరకు కాళేశ్వరం అభివృద్ధి పనులు చేపట్టామని ఇరిగేషన్ సెక్రటరీగా కొద్దికాలమే పనిచేశానని సోమేష్ కుమార్ కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ వైఫల్యాలపై విచారణజరుపుతున్నా జస్టిస్ పిసిఘోష్‌కు వాగ్మూలం ఇస్తూ తెలిపారు. కాళేశ్వరం కమిషన్ విచారణ రెండో రోజు గురువారంకొనసాగింది. రిటైర్డ్ ఐఏఎస్, మాజీ సీఎస్ సోమేష్ కుమార్, గత సీఎంవోలో కీలకంగా పనిచేసిన స్మిత సబర్వాల్ కమిషన్ ముందు విచారణకు క్రాస్‌ఎగ్జామినేషన్ ఎదుర్కొన్నారు. బహిరంగ విచారణలో సోమేష్ కుమార్, స్మిత సబర్వాల్‌ను కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ఈ ప్రాజెక్ట్‌తో సంబంధం ఉన్న అధికారులు అందరికీ కూడా నోటీసులు ఇచ్చి కమిషన్ ఛైర్మన్ వారి నుంచి అఫిడవిట్ గతంలో తీసుకున్నారు. వాటి ఆధారంగానే ఇప్పుడు వారిని క్రాస్ ఎగ్జామిన్ చేస్తున్నారు. మాజీ సీఎస్ సోమేష్ కుమార్ పిలిచిన వెంటనే విచారణ హాల్లోకి రాకపోవడం తో కమిషన్ ఛైర్మన్ ఘోష్ అసహనం వ్యక్తం చేశారు. బ్యారేజ్‌లకు సంబంధించి అనుమతుల విషయంలో ప్రశ్నలు జస్టిస్ వేశారు. మూడు బ్యారేజీల విషయంలో సీఎస్, ఇరిగేషన్ సెక్రెటరీగా ఉన్నప్పుడు ఏమైనా డీల్ చేశారా?



అని కమిషన్ ప్రశ్నించడంతో ఆయన సమాధానం ఇస్తూఇరిగేషన్ సెక్రెటరీగా కొద్దికాలమే ఉన్నానని చెప్పారు. చీఫ్ సెక్రటరీగా ఉన్నప్పుడు కేబినెట్ నిర్ణయాల మేరకు ముందుకు వెళ్లానని సోమేష్ కుమార్ చెప్పారు. సీఎస్‌గా ఉండి ఏ నిర్ణయమైనా కేబినెట్ అనుమతి ప్రకారమే తీసుకుంటాను అనడం కరెక్టేగానే అంటున్నారా?! నిబంధనలకు వ్యతిరేకంగా మూడు బ్యారేజీల నిర్మాణాలు జరిగినట్లు ఏమైనానోట్స్ గుర్తించారా అని కమిషన్ ప్రశ్నించింది. అయిఅడిగే ప్రశ్నలకు సూటిగా మాత్రమే సమాధానాలు చెప్పాలని సోమేశ్ కుమార్‌ను ఘోష్ హెచ్చరించారు. కమిషన్ ముందు హాజరయ్యారని గుర్తుం చుకోండి డిబేట్‌కు రాలేదు అడిగిన ప్రశ్నకు సూటిగాస్పష్టంగా జవాబు చెప్ప ండి అంటూ కమిషన్ తీవ్రస్వరంతో అన్నారు.. సీఎస్‌గా ఉన్నప్పుడు మూడు బ్యారేజీల విషయంలో ఏదైనా తప్పు జరిగినట్లు గుర్తించారా అని కమిషన్ చీఫ్ అడగా.. కమీషన్ అడిగిన ప్రశ్నలకు గుర్తుకులేదు, మర్చిపోయాను, చాలా సంవత్సరాలు అయింది అని సోమేశ్ కుమార్ సమాధానం చెప్పారు. జస్టిస్ పిసిఘోష్ ఐఏఎస్ అధికారిని స్మితను కమిషన్ బహిరంగంగా విచారించింది. మేడిగడ్డ, సుందిళ్ళ, అన్నారం బ్యారేజ్‌లో నిర్మాణం, అనుమతులపై స్మితాను ఘోష్ ప్రశ్నించారు. కేబినెట్ అనుమతి లేకుండానే జీఓలు వచ్చాయా అని స్మితను ప్రశ్నించారు. తనకు తెలియదని స్మితా సబర్వాల్ సమాధానం ఇచ్చారు. ఆనాడు సీఎంవో నుంచి సమాచారాన్ని కలెక్టర్లకు చేరవేయడం మాత్రమే తన విధి అని తెలిపారు.



బుక్‌ఫెయర్‌ను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# సామాజిక చైతన్యానికి హైదరాబాద్ బుక్‌ఫెయిర్ మంచి వేదిక

**37వ హైదరాబాద్ బుక్‌ఫెయిర్ ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**హాజరైన మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ కోదండరాం**

**హైదరాబాద్ (ముషీరాబాద్), డిసెంబరు 19, ప్రభాతవార్త:** సామాజిక చైతన్యానికి, సమాజంలో వచ్చే మార్పులపై చర్చించడానికి మంచి వేదికగా హైదరాబాద్ బుక్‌ఫెయిర్ ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. గురువారం సాయంత్రం ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన 37వ హైదరాబాద్ బుక్‌ఫెయర్‌ను ఆయన మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్‌లతో కలసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌ను రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా ప్రోత్సహిస్తుందని, మంచి సందేశం ఇవ్వటం కోసమే ఈరోజు తాము పాల్గొన్నామని తెలిపారు.

తమ కలం, గళం ద్వారా సమాజాన్ని చైతన్య పరచటంతోపాటు ప్రజా పోరాటాలు చేసిన కవులు, కళాకారుల పేర్లు బుక్‌ఫెయిర్ వేదికలకు పెట్టటం ద్వారా మంచి సందేశం ఇచ్చారని అభినందించారు. సాయుధ రైతాంగ పోరాటం, తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమంలో కూడా చరిత్ర కొంత వక్రీకరణకు గురైందని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో సమిధలైన వారి కంటే రాజకీయ ప్రయోజనం పొందిన వారికే ఎక్కువ పేరు వచ్చిందని, తమకు అనుకూలంగా రాయించుకున్న చరిత్రనే అసలైన చరిత్ర అని గత పదేళ్ల నుంచి కొందరు ప్రచారం చేయించుకుంటున్నారని ఆరోపించారు. కాళోజీ, దాశరథి లాంటి కవులెందరో తెలంగాణ తొలిఉద్యమానికి స్ఫూర్తినిచ్చారని, అందెశ్రీ, గూడ అంజయ్య, గద్దర్ వంటి వారు మలిదశ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చారని, తెలంగాణ ఉద్యమంలో పోరాడిన వారి పేర్లు చరిత్రలో ఉండాలని, పోరాడి అమరులైన వారి గురించి చరిత్రకారులు రాస్తేనే తెలుస్తుందని అన్నారు.

చరిత్రకారులు రాసిన పుస్తకాలు చదవటం ద్వారా భవిష్యత్‌తరాల వారికి అసలైన తెలంగాణ చరిత్ర అర్థమవుతుందన్నారు. కొత్త తరానికి తెలిసింది గూగుల్ మాత్రమేనని, సాంకేతిక పరిజ్ఞానం పెరగటంతో డిజిటల్ మీడియా కారణంగా పుస్తకాల ప్రాధాన్యత తగ్గిపోతోందని, నిజమైన చరిత్రను తెలియచేయటానికి ఏర్పాటైన పుస్తక ప్రదర్శనకు రాష్ట్ర ప్రభుత్వం సముచిత గౌరవం ఇస్తుందని హామీ ఇచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ డాక్టర్ రియాజ్, జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి, సీనియర్ పాత్రికేయులు కె.శ్రీరామచంద్రమూర్తి, ప్రొఫెసర్ రమా మెల్కొటే, బుక్‌ఫెయిర్ అధ్యక్షుడు. కవి యాకూబ్, కార్యదర్శి ఆర్.వాసు, కోశాధికారి నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు బాల్‌రెడ్డి, శోభన్‌బాబు, సూరిబాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కృష్ణారెడ్డి, సాంబశివరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

# నేటి నుంచి వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలు

**ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హాజరుకానున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సిఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్ (అత్తాపూర్), డిసెంబరు 19, ప్రభాతవార్త:** నేడు, రేపు జరగనున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాల ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మహిళా రైతులు కూర్చోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. గురువారం వ్యవసాయ కార్యదర్శి ఎపిసి ఎం.రఘునందన్ రావు , కమిషనర్ గోపి లతో కలిసి మంత్రి రాజేంద్రనగర్ లోని పిజెటిఎయు స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఆడిటోరియంను పరిశీలించారు. ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, ఇతర ఉన్నతాధికారులు జరుగుతున్న ఏర్పాట్లను మంత్రికి వివరించారు. కార్యక్రమాల నిర్వహణలో సమయపాలన పాటించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులకి ఉపయోగపడేలా, ఆవరణలో అనువైన ప్రదర్శనలు ఏర్పాటు చేయాలన్నారు. గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పర్యటన ప్రసంగ కార్యక్రమాల్లో సమయపాలన పాటించాలని తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.

# అసెంబ్లీలో మాజీమంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలపై గందరగోళం

**రికార్డుల నుంచి తొలగించిన స్పీకర్**



**హైదరాబాద్, డిసెంబరు 19 ప్రభాతవార్త:** అసెంబ్లీలో మాజీమంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలపై గందరగోళం ఏర్పడింది. రాష్ట్ర రుణాలపై స్వల్పకాలిక చర్చ సమయంలో ఎవడయ్యా యూజ్‌లెస్ ఫెలో.. దొంగ అన్నది అని హరీశ్‌రావు అన్నారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే నన్ను దొంగ అంటే.. నేను యూజ్ లెస్‌ఫెలో అన్నాను ఇది తప్పా? వాళ్లు అనవద్దుకదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. దీంతో గందరగోళం మరింతగా పెరిగింది. ఈ క్రమంలో మాట్లాడిన శ్రీధర్‌బాబు కాంగ్రెస్ సభ్యులు మాట్లాడింది మైక్‌లో మాట్లాడలేదని అది ఎవరికి వినబడలేదని కానీ హరీశ్‌రావు మైక్‌లో మాట్లాడింది అందరికీ వినిపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే తనను దొంగ అంటేనే నేను అలా అన్నానని తనను అన్న సభ్యుడిని శ్రీధర్‌బాబు సమర్థిస్తారా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. తనపై రన్నింగ్ కామెంటరీ చేసిన సభ్యుడిని నేను అన్నానన్నారు. ఈ క్రమంలో రాజగోపాల్‌రెడ్డి.. మీరు హోమ్‌మినిస్టర్ అయ్యాక మైక్ ఇస్తారని, ఇప్పుడు మీకు ఎలిజిబులిటి లేదన్నారు. మీరు హోంమంత్రి కావాలి. ఐ విష్ యూ షుడ్ హోమ్ మినిస్టర్ అని హరీశ్‌రావు అన్నారు. సభను నడిపే పద్ధతి ఇది కాదన్నారు. హరీశ్‌రావు వ్యాఖ్యలపై స్పందించిన రాజగోపాల్‌రెడ్డి.. హరీశ్‌రావుతో సీనియర్ సభ్యుడు. ఆయన నాకు వ్యక్తిగతంగా దగ్గరి మిత్రుడు. ఆన్‌రికార్డు మైక్‌లో ఓ సభ్యుడిని యూజ్‌లెస్ ఫెలో అనడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంచి పనులు చేస్తుంటే మీరు జీర్ణించుకోవడం లేదు. ఇక్కడ మాట్లాడేదంతా తెలంగాణ ప్రజలు వింటున్నారు. మేమే అధికారంలో ఉంటామని మీరనుకున్నారు. కానీ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారు. సీఎం నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంచి పనులు చేస్తుంటే జీర్ణించుకోలేక అస హనంతో ఒక సభ్యుడిని పట్టుకుని అలా మాట్లాడుతున్న హరీశ్‌రావు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మాట కొత్తసభ్యుడు ఎవ రైనా అంటే పోనీలే అనుకునేవాళ్లం, కానీ హరీష్‌రావు వంటి సీనియర్ సభ్యులు ఇలాంటి మాట్లాడటం బాధాకరం అన్నారు. కాగా హరీశ్‌రావు వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ తెలిపారు.

# కేంద్రమంత్రి అమిత్‌షా క్షమాపణ చెప్పాలి.. రాజీనామా చేయాలి



కేంద్రమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలపై నిరసన తెలుపుతున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల ఛైర్మన్ వీర్లపల్లి శంకర్**

**అసెంబ్లీ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన**

**హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**

**షాద్‌నగర్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** దేశ ప్రజలకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా క్షమాపణ చెప్పాలని, అదేవిధంగా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల ఛైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పట్ల అమర్యాదగా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా అసెంబ్లీ ఎదుట గురువారం కాంగ్రెస్ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న అంబేద్కర్ భవనం ఎదుట మంత్రులు, ఎమ్మెల్యే, పలువురు ఆందోళనకు దిగారు. అమిత్‌షా క్షమా పణ చెప్పాలని, రాజీ నామా చేయాలని డిమాం డ్ చేసినట్లు స్థానిక మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియా తో మాట్లాడుతూ రాజ్య సభలో అమిత్ షా డాక్టర్ బీఆరన అంబేద్కర్ పట్ల చేసిన వ్యాఖ్యలను చూ స్తుంటే వారికి రాజ్యాంగం పట్ల నమ్మకం, గౌరవం లేదని అర్థమవుతుందని తెలిపారు. మొన్నటి రోజు రాజ్యసభలో అమిత్ షా మాట్లాడిన మాటలను తాను మాట్లాడలేదు ఎవరో ఎడిట్ చేశారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అమిత్‌షా చేసిన తప్పును కప్పిపుచ్చుకుని దేశ ప్రజలను బీజేపీ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. అంబేద్కర్ పట్ల అమర్యాదగా మాట్లాడి బీజేపీ నాయకుల మనసులో ఏముందో వెలిబుచ్చాలని అన్నారు. బీజేపీ నేతలకు దళితుల పట్ల చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం కూడా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. అసెంబ్లీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు నిరసనలో పాల్గొన్నట్లు తెలిపారు.

# బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రాన్ని దివాళా తీయించాయి

**రాష్ట్రం అప్పులు రూ.8 లక్షల కోట్లు**

**రెండు పార్టీలపై మండిపడిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్**

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుండి ఇప్పటి వరకు బిఆర్ఎస్, కాంగ్రెస్ పాలకులు చేసిన అప్పులు, తప్పిదాల ఫలితంగా రాష్ట్రం ఏ విధంగా దివాళా తీసిందో శాసనసభ సాక్షిగా బయటపడిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రూ.6 లక్షల 71 వేల 756 కోట్లు అప్పు చేసినట్లు ప్రభుత్వమే ప్రకటించింది. అదే సమయంలో యేడాది పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1 లక్షా 27 వేల కోట్లకుపైగా అప్పులు చేసినట్లు కూడా అసెంబ్లీ సాక్షిగా వెల్లడైంది. ఈ రెండు పార్టీలను గెలిపించి అధికారం కట్టబెట్టిన పాపానికి రూ. 8 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని పూర్తిగా దివాళా తీయించారు. ప్రజల చేతికి చిప్ప అందించారు. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి ముందు ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ఈ రెండు పార్టీల స్వార్థ ప్రయోజనాలు, దివాళా కోరు విధానాలవల్ల చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే కొత్తగా మళ్లీ అప్పులు తీసుకునే దుస్థితి ఏర్పడటం అత్యంత బాధాకరం. దివాళా తీసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సాకుగా చూపి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎగ్గొట్టేందుకు సిద్దమైందన్నారు. వాస్తవానికి అధికారంలోకి రావడానికి ముందే తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం బాగోలేదని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అనేక సభల్లో చెప్పారు. అయినప్పటికీ 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేయడంతోపాటు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రతి హామీని అమలు చేసి తీరుతామని ప్రకటించారు.

తీరా అధికారంలోకి వచ్చాక అప్పులను సాకుగా చూపి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దాటవేత ధోరణిని అవలంబించడం సిగ్గు చేటు. కాంగ్రెస్ తీరును చూస్తుంటే బిఆర్ఎస్ బాటలోనే నడుస్తున్నట్లు స్పష్టంగా కళ్లకు కట్టినట్లు కన్పిస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలు ఇప్పటికే తమ తాహతుకు మించి వివిధ రూపాల్లో పన్నులు చెల్లిస్తున్నారు. చెమటోడ్చి సంపాదించిన సొమ్ములో పన్నులు చెల్లిస్తూ రాష్ట్రానికి ఆదాయం సమకూరుస్తుంటే కస్టోడియన్‌గా ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సక్రమంగా వినియోగించాల్సిన పాలక పక్షాలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం, స్వార్థ పూరిత ప్రయోజనాల కోసం ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి ప్రజలపై మోయలేనంత భారం మోపడం సిగ్గు చేటు. చేసిన తప్పిదాలను అంగీకరించి, ప్రజలకు క్షమాపణ చెప్పాల్సింది పోయి, సిగ్గు లేకుండా అప్పులు చేయడం కరెక్టేనని అసెంబ్లీ సాక్షిగా సమర్థించుకోవడం కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నేతల బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కర్రకాల్చి వాతపెట్టినా బుద్ధి రాకపోవడం ఆ పార్టీ నేతల తీరుకు నిదర్శనం. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును చూస్తుంటే అప్పులు తీసుకోవడంలో బిఆర్ఎస్ పార్టీని మించి పోయింది. ఒక ఏడాదిలోనే రూ.1,27 వేల కోట్లకుపైగా అప్పులు తీసుకుందంటే...మిగిలిన నాలుగేళ్ల కాలాన్ని కలిపి రూ.6 లక్షల కోట్లకుపైగా అప్పులు తీసుకునే పరిస్థితి కళ్లముందే కన్పిస్తోంది. ఇదే జరిగితే తెలంగాణ రాష్ట్రం ఊహించనంతగా ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడే ప్రమాదముంది. ఈ విషయంలో ప్రజలను చైతన్యవంతం చేసి రాష్ట్రాన్ని మరింత అప్పుల పాలుకాకుండా ఉండేందుకు, రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి 6 గ్యారంటీలను అమలు చేయించేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి తరువాత ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు.

# ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా హైదరాబాద్ మెట్రో ఫ్రీక్వెన్సీ పెంపు

**శాసనమండలిలో మంత్రి శ్రీధర్‌బాబు సమాధానం**

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండీఏ) పరిధిలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా హైదరాబాద్ మెట్రో ఫ్రీక్వెన్సీ పెంచితే సరిపోతుందని.. అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీధర్ బాబు శాసనమండలిలో తెలిపారు. హైదరాబాద్ నగరంలోని మెట్రో రైళ్లు మూడు కోచ్‌లతో అధిక రద్దీతో తిరుగుతున్నాయని.. కొన్ని మెట్రో నగరాల్లోలాగా హైదరాబాద్ నగరంలో 8 కోచ్‌లతో మెట్రో రైళ్లను నడిపే ప్రతిపాదన ఉందా అని సభ్యులు అమీర్ అలీఖాన్, టి జీవన్ రెడ్డి గురువారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమాధానమిచ్చారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో 3 కోచ్ రైళ్లుగా నిర్వహించబడుతున్నాయని మంత్రి తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైళ్లలో పనిదినాల్లో ప్రత్యేకించి పీక్ హవర్స్‌లో అధికరద్దీ ఉంటుందని.. ప్రపంచవ్యాప్తంగా కూడా పీక్ హవర్స్‌లో మెట్రో రైళ్లు అధిక వద్దీ కలిగి ఉంటాయన్నారు. హైదరాబాద్ మెట్రో 3 కోచ్‌ల రైళ్లను నడపడానికి రూపొందించబడిందని.. వాటిని 6 కోచ్‌ల రైళ్లు నడపడానికి మార్పు చేయవచ్చని.. హైదరాబాద్ మెట్రో డిజైన్ 8 కోచ్ రైళ్లను నడపడానికి అనుమతించరని మంత్రి తెలిపారు. అన్ని ఇతర ప్రభుత్వ మెట్రోల వలే కాకుండా హైదరాబాద్ మెట్రో అనేది ఒక పీపీపీ ప్రాజెక్టు అని తెలిపారు. అయితే కోచులు కాదు ఫ్రీక్వెన్సీ పెంచితే చాలన్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా హైదరాబాద్ మెట్రో ఫ్రీక్వెన్సీ పెంచితే సరిపోతుందని.. మెట్రో రైల్ నడిచే ఇతర నగరాల్లో కూడా ఫ్రీక్వెన్సీ పెంచి రైళ్లను నడుపుతారని తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైల్ 3 కోచ్‌ల పద్ధతిలో నడుస్తుందని.. 6 కోచుల మెట్రో రైల్ నడిచేలా హైదరాబాద్ మెట్రో డిజైన్ చేశారని తెలిపారు.

# రోజుకో వేషంతో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల డ్రామాలు : ఎమ్మెల్యే సామేల్

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** అసెంబ్లీకి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు రోజుకో వేషంతో డ్రామాలు చేస్తూ చిందుకళాకారుల భాగవతాలను తల పిస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ విమర్శించారు. పదేళ్లు మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా పనిచేసి ఇప్పుడు రోజుకో వేషం వేస్తూ నాటకాలు వేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు. వారు అధికారంలో ఉండి ఇసుక దోపిడీ, భూదోపిడీలతో సర్వం దోచుకున్నారని, ఏనాడు ఆటో డ్రైవర్లను, రైతులను, ఆర్టీసి కార్మికులను పట్టించుకోలేదని ఆయన అన్నారు. ఆటోడ్రైవర్‌ను ఇళ్లకు రానివ్వలేదని 34 మంది ఆర్టీసి కార్మికులు చనిపోయాక వారి ఇష్టమొచ్చిన విధానాలు తెచ్చి నియంతలుగా వ్యవహరించారని దుయ్యబట్టారు. ప్రజలను మోసం చేయాలనుకోవడం ఇక చెల్లదు మీ డ్రామాలు ఇక బంద్ చేయాలి అని హితవు చెప్పారు. ఎంతసేపు శాసనసభను అడ్డకోవాలే, ప్రభుత్వం బద్నాం చేయాలే అనే యావతో ఉన్నారని అన్నారు. భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి నకిరేకల్ నియోజకవర్గాలకు సాగునీరు అందుతుందని కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి బీర్ల ఐలయ్య హర్షం వ్యక్తంచేస్తూ పలు సందేహాలను మంత్రిని నివృత్తి చేయడానికి ప్రశ్నించారు.

# విలాస జీవితానికి నిర్వచనం జైన్‌ప్రముఖ్ సమృద్ధి టవర్

**శంషాబాద్ నడిబొడ్డున గ్రీన్‌స్పేస్‌తో ల్యాండ్‌స్కేప్ నిర్మాణాలు**



**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** విలాసవంతమైన జీవితంకు నిర్వచనం జైన్ ప్రముఖ్ సమృద్ధి టవర్ ప్రతీకగా నిలుస్తోంది. శంషాబాద్ నడిబొడ్డున సౌకర్యాలు, విలాసవంతమైన జీవనంకు నాణ్యత,మన్నిక ధృడమైన నిర్మాణాలు వారి నిబద్ధతకు నిదర్శనం ల్యాండ్‌స్కేప్‌తో కొత్తనిర్మాణలుచేపట్టారు . జైన్ ప్రముఖ్ సమృద్ధి టవర్స్ ప్రీమియం మెటీరియల్స్, అత్యాధునిక నిర్మాణ సాంకేతికతను జోడించి పర్యావరణ అనుకూల పద్ధతులను ఉపయోగించి నిర్మించబడింది. నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ప్రతి ఇల్లు తరతరాలుగా ఉండేలా నిర్మించబడుతున్నది. పర్యావరణ స్పృహతో కూడిన అభివృద్ధిని సృష్టించడంపై కంపెనీ దృష్టి సారించి అందుకు అనుగణంగా సహజమైన లైటింగ్, వెంటిలేషన్ గ్రీన్ స్పేస్‌లను కూడా కలిగి ఉంటుంది. రెండు దశాబ్దాలుగా, జైన్ కన్స్ట్రక్షన్స్ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ల్యాండ్‌స్కేప్‌ను ఆన్‌టైమ్ డెలివరీ, వినూత్న డిజైన్‌లు రూపొందించారు. కస్టమర్ సెంట్రిక్ విధానంతో స్థిరమైన ట్రాక్ రికార్డ్‌తో మారుస్తోంది. నగరం అంతటా మైలురాయి ప్రాజెక్ట్‌లను పంపిణీ చేసింది, వేలాది మంది సంతృప్తి చెందిన గృహయజమానుల విశ్వాసం సంపాదించింది. జైన్ ప్రముఖ్ సమృద్ధి టవర్స్ ఈ వారసత్వం యొక్క కొనసాగింపు, ఉత్తమమైనది తప్ప మరేమీ కోరని వారి ఆకాంక్షలను తీర్చడానికి రూపొందించబడింది. ఇది జైన్ కన్‌స్ట్రక్షన్స్ యొక్క శ్రేష్ఠత పట్ల అచంచలమైన నిబద్ధతకు జీవనశైలిని పునర్నిర్వచించే గృహాలను నిర్మించాలనే వారి దృష్టికి నిదర్శనం. హైదరాబాద్ ఆర్థికాభివృద్ధి మరియు పట్టణాభివృద్ధికి కేంద్రంగా ఆవిర్భవించడం కొనసాగిస్తున్నందున, జైన ప్రముఖ్ సమృద్ధి టవర్స్‌లో పెట్టుబడులు పెట్టడం వల్ల విలువైన ఆస్థి లభిస్తుంది. ఇల్లు మాత్రమే కాకుండా సురక్షితమైన విలువైన ఆస్తి కూడా ఇది చిరునామా కావడంతో భవిష్యత్ పెట్టుబడులకు కూడ ఇది చివరి ఎంపిక కూడా అని హైదరాబాద్‌లోని స్థిరాస్థి పెట్టుబడిదారులు భావిస్తారు. ప్రధాన ప్రదేశం, అసాధారణమైన సౌకర్యాలు మరియు నిష్కళంకమైన నిర్మాణ నాణ్యత దీర్ఘకాల ప్రశంసలను నిర్ధారిస్తాయి, ఇది గృహ కొనుగోలుదారులకు మరియు పెట్టుబడిదారులకు ఒక వివేకవంతమైన పెట్టుబడిగా చేస్తుంది. జైన్ ప్రముఖ్ సమృద్ధి టవర్స్ కోసం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది, దీనికి గౌరవనీయమైన భాగస్వాములు, వాటాదారులు మరియు భవిష్యత్ గృహ యజమానులు హాజరయ్యారు.



# జానపద కళాకారుడు మొగిలయ్య కన్నుమూత

**మంత్రి పొన్నం ప్రభాకర్ రూ. 50వేల ఆర్థిక సహాయం**

**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి చేయూత**

**పలువురు ప్రముఖుల ప్రగాఢ సంతాపం**

**దుగ్గొండి, డిసెంబరు 19, ప్రభాతవార్త :** 2023 సినిమా పరిశ్రమలో ప్రజల నాలుకల్లో మెదిలిన బలగం సినిమా గాయకుడు పస్తం మొగిలయ్య ఇక లేరు. గురువారం తెల్లవారు జామున వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో మృతిచెందగా ఆయన స్వస్థలం దుగ్గొండి మండల కేంద్రానికి తీసుకురాగా పలువురు సినిమా పరిశ్రమ ప్రముఖులు, రాజకీయ నాయకులు మొగిలయ్య భౌతికకాయానికి నివాళులర్పించారు. ఈ ప్రాంతంలోని పలువురు సంతాపం వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు పిసిసి సభ్యుడు బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి రూ. 50వేల ఆర్థిక సహాయం అందజేశారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి మృతుని భార్య కొమురమ్మకు యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బలగం సినిమా అవకాశం రావడంతో బాలిబాలి తోడుగా మాతోనుండి అనే పాటతో సామాన్య ప్రజల్లో చెరగని ముద్ర వేశారు. ఆయన కొంతకాలంగా కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులతో అనారోగ్యం పాలయ్యాడు. బలగం మొగిలయ్యగా పెరుగాంచారు. మొగిళయ్య మృతితో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. మృతుడికి భార్య కొమురమ్మ, కుమారుడు సుదర్శన్‌లు ఉన్నారు. ఈ పరామర్శలో జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ పొన్నం మొగిలి, నాయకులు గుండెకారి రంగారావు, రవికుమార్, మేర్గు రాంబాబు, కామిశెట్టి ప్రశాంత్, అశోక్, రమేష్‌లు పాల్గొన్నారు. కాగా నాయకులు చెన్నారి కిరణ్‌రెడ్డి, సొసైటి ఛైర్మన్ బట్టు పైడయ్య, నర్సంపేట మార్కెట్ కమిటి డైరెక్టర్ రామారావు, సురేష్, శ్రీనివాస్, ద్యాగం శివాజీ, ధర్మారెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.


హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్

బహిరంగ ప్రకటన, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్, ఫైల్ నెం.006382/BP/HMDA/1483/SKP/2024

ఫైల్ నం. 014004/BP/DTCP/3120/0029/2023, తేది: 06.03.2024 ప్రకారం తెల్లాపూర్ మున్సిపాలిటీచే ఆమోదింపబడిన 495.75 చ.మీ. విస్తీర్ణం సంగారెడ్డి జిల్లా, రామచంద్రాపురం మండలం, తెల్లాపూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నం.323/4లో ప్లాట్ నం.లు. 659-ఎ & 660-ఎలో స్టిల్+4 పై అంతస్తుల రెసిడెన్షియల్ బిల్డింగ్ నిర్మాణానికి అనుమతి కోసం M/s. స్పైర్ హోమ్స్ ప్రతినిధి శ్రీ బాచుపల్లి గంగాధర్‌రావు గతంలో దరఖాస్తు చేసుకున్నారు.

495.75 చ.మీ. విస్తీర్ణం సంగారెడ్డి జిల్లా, రామచంద్రాపురం మండలం, తెల్లాపూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నం. 323/4లో ప్లాట్ నం.లు 659-ఎ & 660-ఎలో TDR తో రెసిడెన్షియల్ బిల్డింగ్ యొక్క 5వ అంతస్తు అనగా అదనపు TDR అంతస్తు యొక్క ఆమోదం కొరకు M/s. స్పైర్ హోమ్స్ ప్రతినిధి శ్రీ బాచుపల్లి గంగాధర్‌రావు తేది: 08.06.2024న దరఖాస్తు చేసుకున్నారు.

కాబట్టి సర్వే నెం.323/4లో ప్లాట్ నెం.659-ఎ & 660-ఎలలో పేర్కొన్న భవనం యొక్క ప్లాట్ యజమానులు/కొనుగోలుదారులు/అగ్రిమెంట్ హోల్డర్లు, సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ గ్రామం వద్ద ఉన్న ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి (15) రోజులలోపు ఈ కార్యాలయానికి ఏదైనా అభ్యంతరాలు/సూచనలను లిఖితపూర్వకంగా దాఖలు చేయవచ్చు. పైన పేర్కొన్న వ్యవధిలో ఎటువంటి అభ్యంతరాలు/సూచనలు స్వీకరించబడనట్లయితే, ప్లాట్ నంబర్లలో TDR అంతస్తుతో కూడిన నివాస భవనం అదనపు అంతస్తు ఆమోదం కోసం దరఖాస్తు అభ్యర్థన సర్వే నెం. 323/4లో ప్లాట్ నెం.659-ఎ & 660-ఎ. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ గ్రామంలో 495.75 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ కార్యాలయం వద్ద ఉన్న మెటీరియల్ పేపర్‌ల ఆధారంగా పరిగణించబడుతుంది.

సం/-. మెట్రోపాలిటన్ కమిషనర్ తరపున, డైరెక్టర్ ప్లానింగ్-II, HMDA.

DIPR.NO. 8117-PP/CL/ADVT/1/2024-25 తేదీ: 19.12.2024



సెంట్రల్ పవర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్
P.B. నెం.8066, సదాశివనగర్ PO, బెంగళూరు - 560 080
టెలిఫోన్ నంబర్: 080-2207 2271, ఇ-మెయిల్: purchase@cpri.in
వెబ్‌సైట్: http://www.cpri.res.in

టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన-CPRIBLR24NIT02 తేదీ: 20-12-2024

క్రింది వాటి కోసం అర్హత కలిగిన సర్వీస్ ప్రొవైడర్ల నుండి ఆన్‌లైన్ ఇ-టెండర్లు ఆహ్వానించబడ్డాయి:-

1) CPRI భోపాల్, నోయిడా మరియు నాసిక్ వద్ద 30 నం.ల ESM సెక్యూరిటీ గార్డ్‌ల (DGR-ఆర్మ్స్ లేకుండా) సేవల ఏర్పాటు.

2) CPRI – బెంగళూరు మరియు UHVRL – హైదరాబాద్ వద్ద 56 నం.ల ESM సెక్యూరిటీ గార్డ్స్ (DGR-ఆర్మ్స్ లేకుండా) సేవల ఏర్పాటు.

వివరణాత్మక స్పెసిఫికేషన్‌లు, నిబంధనలు & షరతులు, సూచనలు మరియు ఇతర వివరాలతో కూడిన టెండర్ డాక్యుమెంట్‌లను CPRI వెబ్‌సైట్: http://www.cpri.res.in మరియు CPRI ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్: www.tenderwizard.com/CPRI నుండి 20-12-2024 నుండి దయచేసి పొందండి/డౌన్‌లోడ్ చేయండి.

CPRI/ADVT/10/2024
CBC 34104/12/0010/2425 పర్చేజ్ అథారిటీ-CPRI



No. 15-02/2024-Restg.
భారత ప్రభుత్వం
సమాచార మంత్రిత్వ శాఖ
టెలికమ్యూనికేషన్స్ విభాగం, న్యూఢిల్లీ
ఖాళీ సర్క్యులర్

టెలికాం వివాదాల పరిష్కారం మరియు అప్పిలేట్ ట్రిబ్యునల్ (TDSAT)లో ఒక సభ్యుని పోస్ట్ కోసం అర్హత మరియు ఆసక్తి ఉన్న భారతీయ జాతీయుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి.

TDSAT అనేది టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా చట్టం, 1997 ప్రకారం ఈ చట్టం క్రింద వివిధ అప్పీళ్లను విచారించేందుకు ఏర్పాటు చేసిన అప్పిలేట్ ట్రిబ్యునల్. సంబంధిత చట్టాల ప్రకారం టెలికాం, బ్రాడ్‌కాస్టింగ్, ఐటీ, ఎయిర్‌పోర్ట్ టారిఫ్ మరియు ఆధార్ విషయాలపై ట్రిబ్యునల్ అధికార పరిధిని అమలు చేస్తుంది. TDSAT యొక్క ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది.

విద్యార్హత, పోస్ట్‌కి ఇతర అర్హత షరతులు మరియు దరఖాస్తు యొక్క ప్రొ-ఫార్మా డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్, మినిస్ట్రీ ఆఫ్ పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్ & పెన్షన్స్ మరియు TDSAT వెబ్‌సైట్‌లలో అనగా http://www.persmin.nic.in లేదా http://www.dopt.gov.in లేదా http://www.tdsat.gov.in వరుసగా అందుబాటులో ఉన్నాయి. సూచించిన ప్రొ-ఫార్మాలో దరఖాస్తుకు చివరి తేదీ **31వ జనవరి, 2025 సాయంత్రం 05:30 వరకు** పంపవచ్చును.

CBC 06201/11/0013/2425 భారత ప్రభుత్వం యొక్క అండర్ సెక్రటరీ

